
## ఒక దుష్టరాజు తన బానిసలను విడుదల చేసేలా దేవుని మరణదూత అతన్ని ప్రభావితం చేశాడు

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, పాపపు దాస్యం నుండి, మరణం నుండి మరియు దురాత్మల నుండి నీవు విడిపిస్తావని నమ్మడానికి పిల్లలకు సహాయం చేయి"



**మరణదూత**

ఇశ్రాయేలీయులు బానిసత్వ నుండి ఎలా విడుదల పొందారో ఒక పెద్ద అబ్బాయిగాని అమ్మాయి గానీ లేదా ఎవరైనా పెద్దవారు గానీ వివరించాలి.

ఇశ్రాయేలీయులు బానిసత్వం నుండి విడుదల పొందిన విధానాన్ని నాటికగా ప్రదర్శించండి. (నిర్గమకాండం 11-15 అధ్యాయాలు)

- ఆరాధనను నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి, పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- మీరు బోధించే సమయంలో పిల్లలచేత నాటికను ప్రదర్శింపచేసి చూడండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- కథలోని అన్ని విషయాలు ప్రదర్శించచనవసరంలేదు .
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి. ఫరో, భయపడుతున్న వ్యక్తి, కథకుడు, మోషే
- చిన్న పిల్లలు మిగిలిన పాత్రలు ధరించాలి.

### నాటిక – మొదటి భాగం

**కథకుడు :** కథలోని మొదటి భాగం క్లుప్తంగా వివరించాలి.

1) కౄరులైన ఐగుప్తీయులు దేవుని ప్రజలను కొరడాలతో కొట్టి బానిసలుగా బలవంతంగా పనిచేయించుకొన్నారు
2) దేవుడు తన ప్రజల మొరవిని వారిని విడుదల చేయమని ఫరోకు చెప్పడానికి మోషేను పంపించాడు.
3) ఫరో వారిని విడుదల చేయడానికి నిరాకరించాడు. కాబట్టి దేవుడు ఆ దేశం మీదికి తెగుళ్ళను పంపించి, ఫరో తన వద్ద బానిసలుగా ఉన్న ప్రజలను విడుదల చేసేలా ఒత్తిడి తెచ్చాడు.

ఆ తర్వాత "దుష్ట రాజైన ఫరోతో మోషే ఏమంటున్నాడో వినండి" అనాలి.

**మోషే :** మహోన్నతుడు సర్వశక్తిమంతుడైన ఇశ్రాయేలీయుల దేవుడు తన ప్రజలను బానిసత్వం నుండి విడుదల చేయమని నీకాజ్ఞాపిస్తున్నాడు.

**ఫరో :** మీ దేవుడెవరు? నేనాయనకెందుకు లోబడాలి? ఐగుప్తు దేవతలు ఇంకా శక్తిమంతులు.

**మోషే :** మీ దేవతలందరి కన్నా మా దేవుడు శక్తిమంతుడని ఋజువు చేయగల తెగుళ్ళను ఆయన మీ మీదికి పంపిస్తాడు.

**కథకుడు :** మొదటి తెగులు! ఐగుప్తీయులు నైలునదికి అద్భుత శక్తులున్నాయని నమ్మేవారు కాబట్టి దేవుడు ఆ నది నీటిని రక్తంగా మార్చాడు.

**ఫరో :** మా దేశంలోని నదులన్నీ చెడువాసన కొడుతున్నాయి. కాని నా ప్రజలు స్వచ్ఛమైన నీటికొరకు బావులు తవ్వుతున్నారు.

**చిన్న పిల్లలు :** కప్పలవలె గెంతాలి.

**కథకుడు :** రెండవ తెగులు! కప్పలు! ఫరో మరియు అతని ప్రజలు ఈ కప్పలను గూర్చి ఏమంటున్నారో వినండి.

**ఫరో :** అంతటా కప్పలున్నాయి. చివరికి నా పడక గదిలోకి కూడా వచ్చాయి. వీటిని వెళ్ళగొట్టండి!

**చిన్న పిల్లలు :** చప్పట్లు కొట్టుచూ, ముఖము మీద మరియు మెడమీద కొట్టుకొంటూ పేలును గూర్చి మొర్రపెట్టాలి.

**కథకుడు :** మూడవ తెగులు! పేలు! పేలును గూర్చి ప్రజలు చెప్పినది వినండి.

**ఫరో మరియు ప్రజలు (చిన్న పిల్లలు) :** తమ చుట్టూ మూగిన ఈగలను తోలివేస్తున్నట్టు నటించాలి.

**కథకుడు :** నాల్గవ తెగులు! ఈగలు! ఫరో మరియు అతని ప్రజలు ఈగలతో ఎలా బాధపడుతున్నారో చూడండి.

**చిన్న పిల్లలు :** ఆవులవలె అరుస్తూ కాళ్ళు, చేతుల మీద పశువులవలె నడుస్తూ, హఠాత్తుగా కిందపడి కొట్టుకోవాలి.

**కథకుడు :** ఐదవ తెగులు! భయంకరమైన పశువుల వ్యాధి, చూడండి, పశువులెలా అల్లాడుతున్నాయో.

**ఫరో మరియు ప్రజలు :** కొంత మంది తమ చేతులను కొందరు కాళ్ళను, మరికొందరు ముఖాన్ని పట్టుకొని విపరీతమైన నొప్పిని భరిస్తున్నట్టు బాధగా అరవాలి.

**కథకుడు :** ఆరవ తెగులు! గడ్డలు – ఫరో మరియు అతని ప్రజలు ఎలా బాధపడుతున్నారో చూడండి అనాలి.

**ప్రజలు :** పై నుండి వడగండ్లు పడతుంటే చేతులు ముఖానికి అడ్డం పెట్టుకొన్నట్టు పెట్టుకోవాలి.

**కథకుడు :** ఏడవ తెగులు! వడగండ్లు, వడగండ్లు పడినప్పుడు ఆ విగ్రహారాధకులు ఏం చేశారో చూడండి అనాలి.

**ప్రజలు :** మిడతలవలె గెంతాలి.

**ఫరో :** మోషే వీటిని తోలివేయి? అవి మా పంటనంతటిని నాశనం చేస్తున్నాయి.

**కథకుడు :** ఎనమిదవ తెగులు! మిడతలు. ఆ మిడతలు ఏం చేస్తున్నాయో చూడండి అనాలి.

**ప్రజలు :** గుడ్డివారివలె తడుముతూ నడవాలి. బాగా చీకటిగా ఉందని అంటూ ఒకరినొకరు ఢీకొని పడిపోవాలి.

**కథకుడు :** తొమ్మిదవ తెగులు! ఐగుప్తీయులు సూర్యున్ని పూజించే వారు గనుక దేవుడు చీకటి కలిగించాడు. సూర్యున్ని శక్తిహీనునిగా చేశాడు. ప్రజలేం చేస్తున్నారో చూడండి అనాలి.

## నాటిక – రెండవ భాగం

**కథకుడు :** కథలోని రెండవ భాగం క్లుప్తంగా చెప్పాలి.

1) చివరి తెగులు ఏమిటంటే, ఒక మరణదూత ఆ దేశమంతా సంచరించి ప్రతి ఇంట్లో జ్యేష్ఠ సంతానాన్ని సంహరించాడు.
2) ఇశ్రాయేలీయులు తమ ద్వారబంధాల మీద గొఱ్ఱెపిల్ల రక్తం పూశారు. దూత ఆ రక్తం చూసి ఆ ఇంటిని దాటిపోయాడు.
3) వారు సిద్ధపర్చుకొన్న గొఱ్ఱెపిల్ల మాంసాన్ని తొందర తొందరగా తిన్నారు. నేటికీ యూదులు ప్రతి సంవత్సరం పస్కా పండుగను ఆచరిస్తారు.

**భయపడుతున్న చిన్నబిడ్డ :** క్రింది పద్యాన్ని నెమ్మదిగా, భావయుక్తంగా కంఠతా చెప్పాలి.

చిన్నబిడ్డ అంటున్నాడు. "నేను నిద్రపోలేక పోతున్నాను,
నా గుండె భయంతో కొట్టుకొంటున్నది!".
ఈ రోజే అది జరుగుతుందని మోషే అన్నాడు.
మరణదూత ఐగుప్తు దేశంలో సంచరిస్తాడు.

నేను మా ఇంట్లో జ్యేష్ఠ పుత్రున్ని మరణిస్తానట, గొఱ్ఱెపిల్ల రక్తం మా ఇంటి ద్వారానికి పూయకపోతే!

రాత్రయ్యింది ఇంకా చీకటి చిక్కబడుతుంది. చల్లగాలి మరింత చల్లబడుతున్నది.

ఏ ఇంట్లోనూ శబ్దంలేదు. అసలు ఆ దూత రానేరాలేదేమో!

ఓ! ఎవరిదో ఏడుపు దూరం నుండి వినిపిస్తుంది.

దేవుని మరణదూత సంచారం చేస్తున్నాడు.

మరొక ఆర్తనాదం దగ్గరిలోనే!

చుట్టు పక్కల ఏడ్పులు మిన్నంటుతున్నాయి. నాకు ఏ కేకలూ వినబడడంలేదు వెక్కిళ్ళు తప్ప!

నేను బతికే ఉన్నాను! బతికే ఉన్నాను గొఱ్ఱెపిల్ల రక్తం నన్ను బ్రతికించింది.

## నాటిక - మూడవ భాగం

**కథకుడు :** కథలోని మూడవ భాగం క్లుప్తంగా చెప్పాలి.

1) ఫరో ప్రజలను పోనిస్తాడు. కాని అంతలోనే మనసు మార్చుకొని వారి వెనుక తన సైన్యాన్ని పంపిస్తాడు.

2) తన ప్రజలు దాటి వెళ్ళగలుగనట్లు దేవుడు ఎర్రసముద్రంలో దారిని ఏర్పరచాడు.

3) ఫరో సైనికులు వారిని వెంబడించినప్పుడు నీరు తిరిగి యధావిధిగా ప్రవహించి వారిని ముంచివేసింది.

తర్వాత "చివరి తెగులు తర్వాత అంటే ఐగుప్తీయుల గృహాలన్నింటిలో జ్యేష్ఠ పుత్రులు మరణించిన తర్వాత ఫరో ఏమంటున్నాడో వినండి" అనాలి.


**ఫరో :** నా జ్యేష్ఠ కుమారుడు మరణించాడు. ఈ బానిసలను పోనిస్తాను. కాని....లేదు, లేదు వారిని పోనివ్వను. సైనికులారా వారిని తరిమి పట్టుకొండి. మీ రథాలను, గుఱ్ఱాలను సిద్ధం చేసుకొండి. కనబడ్డ ప్రతి ఇశ్రాయేలీయున్ని చంపండి.

**సైనికులు :** పరుగెత్తి గుఱ్ఱాల మీద స్వారీ చేస్తున్నట్టుగా నటించాలి. తర్వాత నీరు మీదికి వస్తుందని అరవాలి, పడిపోవాలి.

**మోషే :** పరిశుద్ధమైన దేవునికి స్తుతి కలుగునుగాక ఆయన మమ్ములను బానిసత్వం నుండి మరియు మరణం నుండి తన మహాశక్తి ద్వారా రక్షించాడు. ఆమెన్

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**పిల్లలు ఒక కప్ప పటం గీయాలి.** ఆరాధన సమయంలో పెద్దలకు ఆ పటాలను చూపిస్తూ దేవుడు కప్పలను తెగులుగా పంపించి, దుష్టుడైన రాజు తన బానిసలను విడుదల చేసేలా చేసాడు అని వివరించాలి.



**కవిత :** నిర్గమకాండం 15:3-6లోని నాలుగు వచనాలను ఒక్కొక్కరు ఒకటి చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి. క్రీస్తు జన్మించక ముందు 1500 సంవత్సరాల క్రితం దేవుడు తన ప్రజలనెలా విడుదల చేశాడో వివరిస్తూ పెద్ద పిల్లలు కవితలు వ్రాయాలి.

**కంఠత వాక్యం :** కీర్తన 91:1

**ప్రార్థన :** ప్రియమైన దేవా నీవు సర్వశక్తిమంతుడవు. అందరికన్నా దుష్టరాజైన సాతాను బంధకాల నుండి నీవు మమ్ములను విడిపించగలవు. మా స్నేహితులను కూడా విడిపించు. యేసు యొక్క శక్తిగల నామంలో వేడుకొంటున్నాం ఆమెన్!

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net